Regd No. N. 44
M. 3813

విశ్వ ప్రకాశం

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక 10344

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కను శా. శ. ౧౮౬౪ స్వభాను మాఘ బ. ౫ [౧౭-౧౦-౧౯౪౨] సోమవారము ● సంచిక ౭౭

ఢిల్లీ శాసనసభా చర్యలు

- మాక్స్వెల్ దొరగారి తుది తను
- దేశ సంరక్షణ శాసనం దాపున భీకర పరిపాలనము
- స్త్రీలపై కొత్త సాంఘిక శాసనం వీగిపోవుట
- బాల బాలికలను కాల్చుట

ఢిల్లీలో అఖిలభారత శాసన మహాసభ సమావేశమయ్యెను. బ్రిటిషు పరిపాలనమునుగూర్చి ప్రభుత్వ సభ్యులు ఇంగ్లీషు సభ్యులు తప్ప తక్కిన వారిలో ఇంచుమించు అందరున్నూ ప్రభుత్వమును తీవ్రముగ విమర్శించిరి. శాసన సభలో జరిగిన కొన్ని ముఖ్య విషయములిందు సంగ్రహింపబడుచున్నవి.

ఇటీవల సరోజినీదేవిగారు కాంగ్రెసు వారెన్నడున్నూ జపాను కనుకూలురై యుండలేదనియు, ఇంగ్లీషుకన్యయగు మీరాబేన్ గారు గాంధీగారిని బెంగాలు ప్రాంతపువారు జపానువారి ఆక్రమణ జరిగేయెడల యేవిధాన నవలంబించవలెనని విచారించగా గాంధీగారు జనులు నహింసా విధానా జపానును తీవ్రముగా ప్రతిఘటించవలెనని చెప్పియుండిరనియు మన్నగు బహువిషయాలనుబయటపెట్టిరి. అందుపై ప్రభుత్వమువారామెపై ఆంక్ష పెట్టిరి దానినిగూర్చి శాసనసభలో బహుప్రశ్నలు వేసిరి. ప్రభుత్వపక్షాన మాక్స్వెల్ అను హైస్రాయి మంత్రి యిట్లనెను. కాంగ్రెసువారు జపానుకు ఓటి సాను భూతిచూపువారని ప్రభుత్వమెన్నడున్నూ అనలేదు.

తర్వాత ఆఫ్రికా ప్రశ్న బయలుదేరెను. దక్షిణాఫ్రికావారు భారతీయులను హీనముగా చూచి కష్టపెట్టుచున్నందున వారిపై ఈదేశమందు ఆంక్షలు పెట్టవలెనని ఒకసభ్యుడే శాసనసభలో తీర్మానించినను ఇంతవరకు ఇండియా ప్రభుత్వము దానిని అమలులో పెట్టకపోవుట శోచనీయమని ఒకతీర్మానముతేగా దానికిసంబంధించిన మంత్రిగారు హైస్రాయిగారు దక్షిణాఫ్రికా మంత్రియగు స్మట్సుగారితో పత్రవ్యవహారాలు సాగించుచున్నారనియు దానిఫలితములు లాభకారిగానే యుండుననియు తెలిపెను.

ఒకసభ్యుడు కాంగ్రెసు బందీలను వదలిపెట్టవలెనని తీర్మానం ప్రవేశపెట్టెను. అందుపైచాలా చర్చజరిగెను. జమ్నాదాసు మెహతా ఇట్లనెను. ఇంగ్లీషువారిని ఇండియానుండి వెంచేయండి అని అన్న కాంగ్రెసు వారిని వదలిపెట్టండి అని అడుగుట అవమానకరము. దేశములో అల్లరిని అణచివేస్తున్నామని సాకుచెప్పి ప్రభుత్వమువారు అమాయకులైన పురుషులను స్త్రీలను, పిల్లలను పట్టుకొని కష్టపెట్టినారు. నాదర్ బాగ్ అనే పట్నంలో చిన్నచిన్న అమాయకపు పిల్లవాండ్లను ఆడపిల్లలు బడిలోనుండి యింటికి పోవుచుండగా తుపాకులతో కాల్చివేసిరి. ఈవిషయమును విచారించిన యుక్తసభ్యులు "ఇదిహత్య (ఖూనీ) తప్ప వేరేమియు కాదు" అని అభిప్రాయమిచ్చిరి.

అబ్దుల్ ఖయ్యూం గారు ఈతీర్మానముపై యిట్లు మాట్లాడిరి నాకు నాపార్టీకి యీ తీర్మానముతో జోక్యంలేదు. ప్రభుత్వము కాంగ్రెసుపై యుద్ధం ప్రకటించినది. అనగా అదిహింసా సాధన ప్రజలమీద యుద్ధంప్రకటించినది. కాంగ్రెసు వారిని వారి తీర్మానమును ఉపసంహరించుకొనవలెనని అడగవలసిన పర్యవసానముగ కర్తవ్యము. మాదేశ స్వాతంత్ర్యమును సాధించుట మాయుద్దేశము. అది చాలా గౌరవప్రదమైనది ఇంగ్లీషువారీదేశాన్ని వదలిపెట్టిపోవలెనని కోరుచున్నాము. కావున మాఆగస్టు నాటితీర్మానాన్ని వదలిపెట్టే ప్రశ్న ఉత్పన్నము కానేరదు. వదలిపెట్టమాటకువస్తే ప్రభుత్వమే వదలుకోవలసియుంటుంది. ముందంజ వెనుకకు పడదు. మా పెద్దలను మీరుకోరినన్నాళ్ళు జైళ్ళలో పెట్టుకోవచ్చును. దేశంలో రాజకీయస్థాపన యెప్పుడుపోగలదంటే అది యింగ్లీషుప్రభుత్వము దేశమును వదలినతర్వాత పోతుంది. అంతవరకుండదు.

మరొకసభ్యుడు దేశరక్షణ శాసనము మూలాన చాలా అన్యాయము జరుగుచున్నదని దానినరికట్టవలెనను తీర్మానం తెచ్చెను. ఆతీర్మానమునకు ఆక్షేపించిరి. నిష్పక్షపాతముగా యుద్ధము కోసం కాంగ్రెసు కేసులలో పనిచేసినందుకు ప్రభుత్వము నిర్బంధించినవిషయము చాలా తీవ్రచర్చకు వచ్చెను. మేజిస్ట్రేట్లు గులామీస్వభావం వహించినారని ఆరోపించిరి. నియోగిగారిట్లు అనిరి మాక్స్వెల్ మంత్రివంటివారే జైజనాథ అను వకీలును విచారణకు పంపవలెను. అతని పక్షమున మాక్స్వెల్ నిందారూపముగా అన్నట్లు పలికిరి.

ఒకసభ్యుడిట్లు తీర్మానం ప్రవేశపెట్టెను స్త్రీలు వ్యభిచారము చేస్తే పురుషులతోపాటు స్త్రీలను కూడా అపరాధులుగా చేసి శిక్షించవలెను. ఆబిల్లుగా సనాన్ని పలువురు తీవ్రముగా ప్రతిఘటించిరి. సమయ ప్రసంగములందే వివాహసౌకర్యాలలో స్త్రీలకన్న పురుషులకే చాలా చెల్లినది. పురుషుని కనుకూలమగు సాంఘిక శాసనాలున్నవి. ఇదిగాక స్త్రీలను ఇంకా పీడించవలెనా. ఈ శాసనము చేయుటకు ముందు స్త్రీకి పురుషునితో సమానముగ అధికారాలియ్యవలెను. అని శ్రీమతి రేణుకారాయిగారు కేకవేసిరి. మనిషి ఎన్ని పెండ్లాలనైనా కట్టుకోవచ్చును కారణంలేకుండా భార్యను వదలిపెట్టవచ్చును, అటువంటి ... ఈ తీర్మానం వీగిపోయినది.

ప్రకటన

మిసుజానమ్మ దిడ్డినారాయణ సమస్త జనులకు తెలియపరచుట ఏమనగా. మా తల్లి శివ చిదంబరయ్య మాచర్ల శంకరయ్యగార్ల నికింద్రాబాదు 3700 పైకిల్లరనగదురఖం మావద్ద జమాగా నుండెను. అటికరఖం రెండు మాసముల క్రిందమాచర్ల శివచిదంబరయ్యగారు తెలుపుచేయగా వారికిపైరఖం ఇట్టిచెప్పినాను ఇప్పుడు మాచర్ల శంకరయ్యగారు మాపైన నదరుగరఖంగురించి దావాలు చేయుటకు భూనినట్లుగా తెల్సినది ఆది శివచిదంబరయ్యగారు శంకరయ్యగారుతమలో తన్కీగా చేసుకొనవలసిన విషయముగాని మాకేమియు బాధ్యతలేదు. దావా వగైరాలు చేసిన దానిఖర్చులకు వారేబాధ్యులై యుండవలెనే నేను బాధ్యురాలి కాజాలను.

దిడ్డి నారాయణ.

ప్రకటన

సంస్థాన వనపర్తి యిలాఖా యాపల్ల గ్రామవాస్తవ్యుడగు పరహారి పెద్ద నారాయణసెట్టి యను నేను అందరకు తెలియజేయుట ఏమనగా- విక్రమ సంవత్సర మార్గశిర బ౨౨ గురువారము (సంపు 17-65) నా గోలకొండ పత్రికలో, నా తమ్ముడగు చిన్ననారాయణ వనపర్తి కోర్టునందున్న మా సమిష్టి ఆస్తులను, నాకు తెలియకుండా అమ్మదలచుకొన్నట్లున్నూ, అట్లు చేయబడు విక్రయములు మొదలగునవి నాఅనుమతిలేనిది చెల్లజాలవనియు ప్రకటించియుంటిని. కాని ప్రస్తుతము చేసున్న నా తమ్ముడు చిన్ననారాయణయున్ను మా సమిష్టిఆస్తిని విభాగము చేసుకొనియున్నాము- గనుక నాతమ్మునికివచ్చిన ఆస్తిని ... అమ్ముకొనుటలో, నాకేమియు అభ్యంతరములేదు గనుక పైవ్రాసిన ప్రకటన ఇప్పటినుంచి వ్యర్థముగుచున్నది.

ఇట్లు

నరహరి పెద్దనారాయణసెట్టి

ఇటలీయుద్ధములో గట్టిప్రతిఘటన

బర్మాయుద్ధంలో తీవ్రత

యూరోపులో యుద్ధరంగములో అంతగా మార్పులు లేవు. జర్మనువారు అంతటను వెనుకకు పోవుచున్నారనియు రష్యావారు వారిని ఒత్తుకొనుచు ముందుకు కదలుచూ పోవుచున్నారనియు అంటున్నారు. పోలెండులో రష్యావివాదమింకా తెగలేదట. చర్చిల్ ప్రధానిగారు స్టాలిన్ సేనానితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుచున్నారట.

ఇటలీరంగములో రామనగరమునుతొందరగా పట్టుకొనవలెనన్న ఇంగ్లీషు అమెరికా సైన్యాల ఉత్సాహానికి కొద్దిగా భంగము కలుగుచున్నది, అక్కడ జర్మన్ సైన్యాన్ని కెస్సర్లింగు సేనాని నడిపించుచున్నాడు రోమాకు దక్షిణములో నున్న కాసినోపట్నంవద్ద శత్రుసేనలతో తీవ్రమైన పోరాటంజరుగుతుంది బర్మాలో ఘోరముగా ప్రతిఘటించుచున్నారని వార్తలువచ్చుచున్నవి, రూజ్వెల్టుగారు పత్రికలవారితో మాట్లాడుచు ఇప్పుడు ఇటలీలోనియుద్ధము చాలా కష్టముగా నడుచుచున్న స్థితిలోనున్నదనియు మొత్తముమీద మిత్రమండలి యే ఆకాశంలోను సముద్రముమీదను బలిష్ఠులైయున్నారనియు, ముందిగాలిపీవి యీరాలికి ప్రోత్సాహము కలిగించుటకై దేవుని ప్రార్థించుచున్నామనియు తెలిపిరి.

జర్మనులు సంకటస్థులై యుద్ధముచేయవలెనని ఆజ్ఞలు పొందినట్లున్నదనియు అందుచేతనే మొరకా విమానాలను చాలా ధైర్యసాహసములతో ప్రాణాలకు తెగించి జర్మనుల విమానదళాలు ఎదిరించినవనియు జర్మనుల విమానాలు చాలా ... చేసినవనియు అనుచున్నారు.

ఇటుజపానువారితో యుద్ధము శాంతి మహాసాగరములోని దీవులలోను, బర్మాలోను సాగుచున్నది. జపానుదేశానికి పోయ్యేమార్గములో ఉండే కూరాబూలా అనేదీవిగద్దపై అమెరికావిమానాలు ౮౦ గనుసోలపాటు బాంబులవర్షం కురిపించినవి. జపానుకు ఇంతదగ్గరగా ఉండేద్వీపముపైదాడి యిదే ప్రథమపర్యాయం. శాంతిసముద్రములో నిమార్షల్ ద్వీపములో పోరాటందెప్పటివలెనే జరుగుచున్నది. శనివారమునాడు జపాను నౌకలు ఒకచోట పోవుచుండగా అమెరికావారు వాటిపై బాంబులువేసిరి. అందు ఆరుఓడలు మునిగిపోయినవి. కొంతకాలములో ముఖ్యకేంద్ర సైన్యము యొక్కఆవగా జపానుతో పోరాడుటకు శాంతిసముద్రం గాని కంపనున్నారట

హిందూస్థానముపై ప్రధానయుద్ధక్షేత్రముగా నిర్ణయించుకొని యిక్కడ బర్మాలోపోరాడును రని లిండ్ సెల్ సేనాని తెలిజచ్చినాడు బర్మాసరిహద్దులో ఇంగ్లీషు అమెరికా సైన్యాలు బర్మాలోనికి కొంతవరకు చొచ్చుకొనిపోయినారట జపానువాడు తనపాతపద్ధతులను మళ్లీ మొదలపెట్టినాడట. మిత్రమండలి సైన్యాలను అటుబర్మాలోనికి పోనిచ్చి తనసైన్యాన్ని ఇండియాతట్టు నడిపించి మిత్రమండలిసైన్యాలకు వెనుకదిక్కు నిలుపినాడు మరికొంత సైన్యము స్థానికులలో కలిసిపోయి మిత్రమండలిసైన్యాలకు ఆపాయంకలిగించే ప్రయత్నంచేసింది కాని వారిఆటలు సాగలేదట.



గోలకొండపత్రిక

స్వభాను సం॥ర మాఘ బ॥ ౫ సోమవారము

పెండ్లిముచ్చట

"Of all actions of a man's-life his marriage does least concern other people yet of all actions of our life it is most meddled with by other people."
— John Seldon.

"ఒక వ్యక్తి పెండ్లిలో ఇతరుల కేమిన్నీ సంబంధ ము లేదుకదా! అయినా మన జీవిత చర్యల న్నింటిలోను పెండ్లి ముచ్చటలోనే ఇతరులు చాలాజోక్యము కలుగజేసుకొంటారెందుకు?" అని అన్నాడొక పెద్దమనిషి. చిన్న చిన్నవారెట్లు పెండ్లిచేసుకుంటే యెవరడుగుతారు. కాని బరోడా మహారాజు చేసుకుంటే అందరూ అడుగుతారు. పూర్వపు ఇండూరు మహారాజుగారు ముంతాజుబేగం కొరకు రాజ్యం పోగొట్టుకొనెను. మైసూరు మహారాజు రెండేండ్లనాడు రెండవపెండ్లి చేసుకుంటే పత్రికలలో ఆందోళనముచేసిరి. రెండవపెండ్లికే ఇంత గడబిడ చేస్తున్నారుకదా పూర్వకాలమేమంచికాలము రాజులకంతా! విజయనగర చక్రవర్తులగు దేవరాయలకు ౧౨౦౦౦ మంది పెండ్లాలుండిరట. ఆయన చచ్చిననాడు ౪౦౦౦ మంది సహగమన మైరట. మాలవ నవాబగుగయాసుద్దీనుకు ౧౫ వేల మంది బేగము లుండిరట! ఆనాడెవ్వరైనా ఆక్షేపించిరా? మరి యీనాడెందు కాక్షేపించుచున్నారు. మనకు బరోడా రాజుగారెన్ని పెండ్లిండ్లుచేసుకొన్నాగాని ఏమాత్రమున్నూ సంబంధములేదు. ఆ విషయం మనకు కాబట్టదు. వారుకోటీశ్వరులు. మహారాజులు. శక్తిసంపన్నులు. వినోదాలకు సంపూర్ణావకాశముకలవారు. ఏమిచేసినా చెల్లుతుంది. కాని అదికాదు ప్రశ్న. వారి వివాహ ఫలితముగా మూడు ప్రశ్నలు బయలుదేరుతున్నవి. ఆ ప్రశ్నలను మాత్రమే చర్చింతము

ఒక భార్యఉండగా యెవ్వరున్నూ రెండవస్త్రీని పెండ్లాడకూడదనిబరోడాలోశాసనమున్నది. ఆశాసనమును పూర్వరాజుచేయలేదు ఈమహారాజుగారే చేయించినారు. మరి యీ మహారాజుగారే దానిని నతిక్రమించి రెండవ స్త్రీనికట్టుకొన్నారు. మహారాణీగారికి ఏడెనిమిదిమంది పిల్లలట సంతాన సమృద్ధికి లోపమేమియు లేదు. అట్టిచో ఇతరుని భార్యయు ఒక కుమారునికని ౨౫ ఏండ్లవయస్సు కలిగి మొదటి భర్తను వదలించుకొనుటకై ఇస్లాం మత స్వీకరణముచేసి కోర్టుద్వారా విడాకులు పొంది, తర్వాత హిందువైన స్త్రీని మహరాజుగారు వివాహమాడుట యేల? రాజు తాను చేసిన శాసనమును తానే అతిక్రమింపవచ్చునా? అనునది మొదటి ప్రశ్న.

హిందువులలో సాధారణముగా రెండవభార్యను చేసుకొనుట అను, చేసుకొన కూడదను శాసనములేకున్నను కారణము లేకుండా చేసుకొనువారిని సంఘము గర్హించుచున్నది. అయినను బలీయులైనవారు సంఘమర్యాదలను, అభిప్రాయాలను, లెక్క పెట్టుటలేదు. రెండవ స్త్రీని కారణము లేకుండా వివాహము కాకుండునట్టి శాసనము అవసరమున్నది. అయితే యీ మాట హైదరాబాదు కొరకు చెప్పుటలేదు. బాల్యవివాహ నిషేధమును త్రోసిపుచ్చిన హైదరాబాదు శాసనసభలో హిందూసంస్కారశాసనాలేవిన్నీ ప్రవేశమే కావని మేము గట్టిగా యెరుగుదుము. మేముచెప్పునది బ్రిటిషిండియా కొరకు, బ్రిటిషిండియాలోని హిందూ మహాసభ హిందూస్త్రీ సమాజములు, సంస్కారసమాజాలుఅన్నియు ఆందోళనచేసి ఇట్టిశాసనమును చేయించవలెను.

అయితే యింత మాత్రముతో చాలదు. హిందూ సమాజమునకు విడాకుల శాసనమున్నూ కావలెను. ఈ భావన ఇదే మహారాజుగారి పెండ్లివలన బయలుదేరుచున్నది. సనాతనులనువారు ఎంత శాస్త్రింపగ్గాలతో బిగించినను ఈ కాలములు సమాజం బంధములలో నుండుట కొప్పుకొనదు ఆర్యసమాజ స్థాపననాటితో పూర్వాచార యుగము ఆగిపోయినది. బరోడా మహరాజుగారికిని పుయ్యూరు రాజాభార్యకున్నూ ఎట్లువివాహంకాగలిగెను? హిందువులలోశూద్రులలోతప్ప ఇతరజాతులలో విడాకులు లేకపోయెను అందుచేత శ్రీ వారొక గొప్పవ్యూహమునపన్నినారు.ఆయిల్లాలు ఇస్లాం మత స్వీకరణము చేసినది. మగనికి తనసూతన మతములోనికి రమ్మని స్వాగతమిచ్చినది.కానిభర్తఒప్పుకోలేదు. హైకోర్టునుంచి వెంటనే విడాకులు పొందినది. పొందిన వారందినాలకే మళ్లీ హిందువై బరోడా మహారాజును పెండ్లాడినది. హిందువులలో విడాకులశాసనం లేనందున ఇంతతంతు జరుగవలసి వచ్చినది. విడాకులు కోరేవ్యక్తి ఇస్లాములోనికి క్రిస్తానీలోనికి ప్రవేశించవలెను తర్వాత తన భాగస్థుని తన నూతన మతములో చేరుమనవలెను. చేరనిచో విడాకులకై కోర్టులో వినతి చేయవలెను. మళ్లీయిష్టముంటే స్వమతములో శుద్ధి కావలెను. ఆపైతనప్రియునితోవివాహముకావలెను. మహారాజుగారు చేసినయీతంతుకొత్తదిగాదు ఇట్టివిదివరకు పలువురు చేసినారు. కావున సనాతనులు ఆలోచించుకొనవలసినదేమనగా విడాకులశాసనము లేనంతవరకు ఇట్టితంతులు ప్రబలిపోవుచుండును. లేదా వ్యభిచారమునకు తావు కలుగవచ్చును

ఈ మూడుసమస్యలను హిందువులాలోచించి సంఘ సంస్కారమునకు తోడ్పడుదురు గాక. సనాతనులైన వారు నెమ్మదిగా సాధక బాధకాలను ఆలోచించవలెనేకాని సంస్కారులను నోటికివచ్చినట్లు తిట్టుటలో తమవాదము చాలా బలహీనమైనదని రుజువుచేసికొనిన వారగుదురు తిట్లు తర్కము కానేరవు. కుతర్కాలకు ఆదరము లేదు కావున శాంతితో గాలి యెట్లు వచ్చుచున్నదో గమనించి హిందూసంఘమును బలపరచు ప్రయత్నాలను చేయుదురు గాక.

---

౧ ఆర్డిబెహిస్తునుండి తుల్జాపూరులో సిటీ వన్ను మాఫాయికి అర్ధణాప్రకారమున్నూ నిజామాబాదులో ఒక అణాప్రకారమున్నూ వసూలు చేయబడును.

గ్రీకు దేశానికి సహాయము

గ్రీకుదేశరాజు యిట్లు ఇండియాకు తెలుపుకొన్నాడు. మూడేండ్లక్రిందట ఇటలీ మాదేశంపై విరిగిపోటు పొడిచెను. దానికి జర్మనీ తోడ్పడెను. గ్రీకులు చూపించిన శౌర్యానికి జర్మనులు కోపం తెచ్చుకొని గ్రీకుల చాలాబాధించినారు. ఇప్పుడు క్రమంగా మాదేశం క్షామంతో బాధపడుతుంది. ఇండియా జనులు మాదేశం తల్లులను పిల్లలను కాపాడవలెనని కోరుతాను. అన్నం బట్టలు మందు పంపవలెనని కోరుతాను.

హైదరాబాదులో చందాలిచ్చేవారు హైద్రాబాదు వార్ పర్పసెస్ ఫండ్ హానరరీ ట్రెజరరుకు పంపగలరు. గ్రీకురాజుగారి కోరికను మనదేశ ధనికులు నెరవేర్తురని ఆశింతుము

దివ్యవాణి సంపాదకునికి జెయిల్ నౌకరీ

సికింద్రాబాదులోని దివ్యవాణిఅనేఒకపత్రికను సాగించుచున్న శిత్రుకల అప్పయ్యశాస్త్రి అనే ఆయన సికింద్రాబాదు జెయిలులలోని ఖైదీలకు సనాతనబోధచేయుటకు బహుకాలమునుండి ఏర్పాటైయున్నాడు, అతనికి నెలకు ౧౫ రూపాయీలజీతం! ప్రతిఆదివారము పోయి అందరిహిందూఖైదీలకు "ధర్మ"బోధ జేస్తాడు. బ్రహ్మచర్యమంటేయేమి? ఆదియెట్లుండి? సత్యమంటేయేమి? అదెట్లుండి ఇట్లాంటివిషయాలపై బోధజేస్తారు, సత్యాగ్రహసంబంధపు రాజకీయఖైదీలు ఆర్యసమాజఖైదీలు ఇతనిబోధలపై అడ్డాదిడ్డప్రశ్నలువేస్తే అక్కడినుండి బయటికివెళ్ళి మద్యమాంసఖైదీలకు దొంగతనం ఖూనీ మున్నగు నేరాలు జేసివచ్చినవారికి "ధర్మ"బోధజేస్తారు- వారికిని వారిడే. ఇతనిపాటు ఇతనిడే, జెయిలులోసంస్కారియైన హిందువుకూడా యేర్పాటుచేయవలెను. లేకపోతే ఈచాందసుడు అక్కడకూడా బాల్యవివాహముకూడదు పూజలమాదుగులుచూస్తేసరే స్నానం లేపొండరీకంచేస్తే రంభాదిభోగపు స్థానములు ఉచితంగా లభిస్తాయి అని బోధించితేయెట్లారెండవపక్షముకూడా చక్రవర్తి గారి బందీగృహాలలో వారికి తెలియవలెను!

[ఒక సికింద్రాబాది]

శివపంచస్తవి

ప్రారంభోత్సవము

నాడు సికింద్రాబాదు శ్రీమిటి నాగయ్యగారి ధర్మనిలయమందున పండిత సిదిరిమఠము వీరభద్రశర్మగారిచే రచింపబడి శ్రీ దూపటి రామిరెడ్డిగారి సాహాయ్యమువలన శివధర్మ గ్రంథమాలా ద్వారా ప్రకటింపబడినట్టి శివపంచస్తవియను గ్రంథరాజముయొక్క ప్రారంభోత్సవము శ్రీ తణికెళ్ళ వీరభద్రుడు ఎం ఏ-ఎల్ టీ గారి యాధిపత్యములో మిక్కిలి చక్కగా జరిగెను- సభకు హైదరాబాదు సికింద్రాబాదు ప్రముఖులును పండితులును నిండుగా విచ్చేసియుండిరి అధ్యక్షుని ప్రారంభోపన్యాసము నోముగిరి శ్రీనివాస వెంకటశేషయ్యగారు శివపంచస్తవినిగూర్చి పండిత సూర్యనారాయణశాస్త్రి విశ్వనాథ సత్యనారాయణ విశ్వనాథ, వెంకటేశ్వర, ఓలుకూరి పాపయ్యశాస్త్రి ఈయూణ్ణి వెంకటవీరరాఘవవీరరాఘవాచార్యులు నిడుదవోలు వెంకటరావు, బండారు తమ్మయ్య గారల యభిప్రాయములు చదువబడినవి. శ్రీ సరివెల్ల విశ్వనాథశాస్త్రి చలమచర్ల రంగాచార్యులుగారు మున్నగు పండితులు గ్రంథము గ్రంథకర్తలను (నిజాంరాష్ట్ర) గ్రంథమాలను మున్నగు విషయములగూర్చి మిక్కిలి చక్కగా చవిచిరి

రెడ్డి హాస్టలు రజితోత్సవం

విరాళములు

[ఆలంపూరు తాలూకాలలో యాత్రింగ వారిచ్చిన విరాళములన్నియు ఇవ్వరుకే]

గద్దం అప్పారెడ్డిగారు	రూ ౨౦౦
కూరా యల్లయ్య సెట్టిగారు	౨౦౦
కూరా నారాయణ సెట్టిగారు	౨౦౦
మారసుముగాల రామిరెడ్డిగారు	౧౫౦
ఉండవల్లి గ్రామస్థులు	౨౦౦
ఇట్టాబి రామస్వామిసెట్టిగారు	౧౦౦
ఆచనోట వెంకటసెట్టిగారు	౧౫౦

హైవాశలకు ఆహ్వానసంఘమువారు చాలా కృతజ్ఞులైయున్నారు-

విజ్ఞానవర్ధని.

● ఎలుకకు రేవక

మాలవ రాష్ట్రములోని మండూమండలమును క్రీ. శ. ౧౪౬౯-౧౫౦౦ వరకు ఘయాసుద్దీన్ రాజ్యంచేసెను. అతనికి ౧౫౦౦౦మంది భార్యలు. ఆ భార్యలకు కావలికాచేవారిని గూర్చి ఫెరిస్తా ఇట్లువ్రాసెను "౫౦౦ తుర్కీయువతులు మగదుస్తులతో ధనుర్బాణములతో ఒకదిక్కు ౫౦౦ హబిషియువతులు మగదుస్తులతో ఖడ్గములతో ఇంకొకదిక్కు కావలికాయుచుండిరి. ఆ సుల్తానువారి బీబీలోని ప్రతిబేగమునకు ప్రతిదినం ౨సేర్లధాన్యం, ౨ రాగి టంకాలు పంచిపెట్టు యేర్పాటుండెను. ఒకనాడు ఒక ముసలిబేగంతో నవాబుండగా అగదిలో ఒకఎలుకరాలుకనబడెను."ఆరేవడిని తిండిలేక యేర్పాటు లేనట్లున్నది. పాపం చిక్కిపోయినది" అని పలుకుచూ ఆనాటినుండి దానికిన్ని బేగముకిచ్చినట్లుగా తిండికొలత యియ్యవలెనని ఆజ్ఞాపించెను"

● గోరీ కి శిక్ష

పై మండూ నవాబు తర్వాతివాడు. నసీరుద్దీన్ అనేనవాబు. అతడుచాలాస్వతంత్రుడు.క్రూరుడు కూడా. ఒకనాడు చెరువులో పడిపోయినాడు. అయ్యో పాపం అని కొందరు స్త్రీలు అతన్ని బయటికి లాగినారు. అతే ఈపనికి మీకెవ్వరు సెలవిచ్చినారు అని వారిని చంపించినాడు. మరొకమారు నవాబుగారు చెరువులోపడిరి. ఎవ్వరున్నూ రక్షించేపాపాన పోలేదు. శ్రీవారికి జలసమాధి సంప్రాప్తించెను. అతడు తండ్రిని చంపియుండెనని తర్వాతికాలములో వచ్చినాతే నవాబు అతనిగోరీపై శాస్త్రోక్తముగా కొరడాదెబ్బలు కొట్టించెను అతడుచాలదని మరికొంతకాలానికి జహాంగీరు చక్రవర్తి అతని గోరీని పగులగొట్టించి పీనుగను బయటికితీయించి నర్మదానదిలో పారవేయించెను!

వివిధ వార్తలు

సూరత్ నగర మునిసిపాలిటీకి యెన్నికలుజరిగినవి- తురకలకు ౧౦ స్థానాలు హిందువులకు ౪౦ స్థానాలు హిందువుల ౪౦ స్థానాలలో ఇంతవరకు ౩౩స్థానాలను కాంగ్రెసు గెలిచినది

సిలోనుపైజపాను విమానదాడి

మరొకమారు సిలోనుపైజపాను వారువిమానాలంపి బాంబులు ౩౨ఫిబ్రవరినాడు వేయించినాడు.ఒకబాంబే వేసిపోయినాడని సర్కారువారు ప్రకటించినారు నష్టంలేదట

ఒరిస్సాలోని ఘుంసూరులోఒకశాసన సభ్యుని సీటుఖాళీకాగాదానికెన్నికలు జరిగినవి. ఒకకాంగ్రెసుసభ్యుడునిలిచినాడు. అతనికి౩,౨౦౦వోట్లులో ౨,౨౦౦వచ్చెను. జయముపొందెను.

వర్ధిఅనే స్థలములోఇండియా ప్రభుత్వమువారు నిర్బంధించియుంచిన ఒక రాజకీయ ఖైదీ రాజారాం అనునతడు పై అంతస్థునుండి దుమికి ప్రాణవిముక్తి ఖైదీవిముక్తి శాశ్వతంగా పొందెను

ఈజిప్టు అను జగత్ప్రసిద్ధ శాస్త్రవేత్త వ్రాసిన స్వహస్తలిఖిత గ్రంథాలురెండు అమెరికాలోని కన్సాసు పట్నంలో వేలంవేయుగా యెవడో ధనికుడు పదకొండున్నర లక్ష డాలర్లను (నాలుగు రూపాయీలు) ఇచ్చికొన్నాడు.

బొంబాయిలో ఒక పాదరసలేయుగల పగానుఒకవైద్యునివద్ద మందులతిన్నాడు సూదన్నారు దూపాయిలిచ్చినాడు మాలిమందు లెక్కించుకొన్నాడు, ఏమిన్నీ లాభంలేకపోయింది. ఇకముందు పైకమియ్యను బాగయ్యేవరకుచికిత్సచేయవలసిందే అని పట్టుకోరినాడు. డాక్టరు అనర్తులాప్పకోలేక ఎంతకొప్పకోవు అని మెల్లగామదించినాడు. అడ్డమువచ్చినవారిని పొడుస్తూ కత్తిచూపినాడు పట్టవచ్చిన పోలీసువాన్ని గాయపరిచినాడు.

నవాబుషా అనేపట్టణములో ఒక కాంగ్రెసు యువకుడు న్యాయస్థానములోనికిపోయి మునిసిఫ్ ముందట కాంగ్రెసుస్వాతంత్ర్య ప్రమాణపత్రము చెప్పి దీనిపై సంతకముచేయుతారా మహానుభావా అని విచారించినాడు మునిసిఫు జవాబుగా ౩నెలల కఠినశిక్షను ప్రసాదించినాడు-

సర్. బి షరంగరావుగారు అనేవారు కాశ్మీరరాష్ట్రంయొక్క మహాప్రధానిగా నియుక్తులైనారు.

ఇంగ్లాండులో సుశేశవైద్యుడు భారతీయుడు ఒలవంతపుయుద్ధం భర్తీలో చేరుటలేదని నిరాకరించినాడు-చేరకుంటే జెయిలులో వేస్తామన్నారు- వర్వాలేదన్నాడు నేను స్వతంత్ర హిందూస్థాన ప్రభుత్వాజ్ఞను మన్నించువాడనేకాని మీ ఆజ్ఞకు లోబడనుఅని అన్నాడు-అందుపై ఇంగ్లాండులో హిందూస్థానీ సంఘమువారు ఈయనసోదరుని చర్య ప్రశంసింపదగినదని తీర్మానించినారు-

హెల్మెన్ కన్యకకు జెయిల్

మిస్ హెల్మెన్ అను యూరోపు దేశ కన్య హిందూస్థానములోవచ్చి సరలాదేవి అను హిందూ పేరును పెట్టుకొని హిందూస్థానసేవ జేయుచున్నది ఆమెను అల్మోరా న్యాయాధికారియెదుట శాసనోల్లంఘనంచేసి జాతీయోద్యమంలో పాల్గొన్నదని చాలానుచేసినారు-అప్పుడు నేనుమీశాస్త్రప్రకారం నేరమే చేసినాను అని ఆమె యొప్పుకొనెను- న్యాయాధికారి ఆమెకు ౬నెలల జెయిలుశిక్ష విధించెను-

యూరపీయుడు టిక్కెటు కలెక్టరును కొట్టెను

శార్ద్వారు, ఫిబ్రవరి ౨.

పోయినశనివారము సాయంకాలము బర్ద్వారు రెలుస్టేషనులో ప్లాట్ ఫారంమీద పనిలోనుండిన టిక్కెటు కలెక్టరును రెండవతరగతి టిక్కెట్లుగలిగియుండిన ఇద్దరు యూరపీయులను మొదటితరగతిలో పోరాదని ఆజ్ఞాపించెను. కొంత వివాదమైన తర్వాత వారలను సామానుతోసహా రెండవతరగతిలో చేర్చిరి, ఆటిక్కెటు కలెక్టరు అక్కడినుండి కదలగానే, అదే రెండవతరగతి పెట్టెలోనుండి మరొక యూరపీయుడువచ్చి ఆటిక్కెటు కలెక్టరును నెత్తురుకారునట్లుగా కొట్టెను.

హైద్రాబాదు రాష్ట్రములో సైరనులధ్వనించే ఫ్యాక్టరీ సీటీలు ఇకముందు ఇట్టి సీటీలియ్యగూడదు.

హైద్రాబాదు రాష్ట్రములో ఇకముందెవ్వరున్నూసర్కారు నిర్ణయించినధరలు కన్నయెక్కువగాపైరను ట్యూబులనుఅమ్మగూడదు.

ప్రకటన

వేములపల్లి లింగయ్యగారి కోడలయిన వేములపల్లి రాజరత్నమ్మ తెలియజేయు. నది యేమనగా !

నేను నా అత్తగారయిన సీతమ్మ మీదను సీతారామాంజనేయుల మీదను; వరంగలు జిల్లా అదాలతు నెం 87/1 01 1346 ఫసలీలోదావా తెచ్చి మనోవర్తి డిక్రీ నెల ౧కి రూ.50 లు చొ॥ పొంది యున్నాను. సదరు డిగ్రీప్రకారము యిప్పటివరకు నాకు రావలసినమొత్తము రూ 12340-0-0కు తామీలు దరఖాస్తు యిచ్చియున్నాను నాకు రావలసియున్నట్టియు జీవితాంతమువరకు రానున్నట్టియు మనోవర్తి బాకీ మొత్తములకు శాస్త్రప్రకారము లింగమయ్యనుంచి సీతమ్మ, సీతారామాంజనేయులకు సంక్రమించబడిన యావదాస్తులు మకూబులుగా (హామీగా) వుంటవని అందరికి తెలిసినవిషయమే. యిట్టిస్థితిలో సదరు సీతమ్మ, సీతారామాంజనేయులు నా హక్కులను మరుగుపరచి భూములను విక్రయించదలచినట్లు నాకు తెలియవచ్చినది. గాన అందరికి తెలియజేయునదియేమనగా నా మనోవర్తి భారమునకు లోబడిన భూములను కొనగూడదు. ఒక వేళ దురాశతో కొన్నట్లయిన నాచే జరుపబడే యావత్తు చర్యలకు మీరున్నూ మీరు కొనబోయెడు ఆస్తులున్నూ బాధ్యులుగా వుండగలరని రూఢిగా నమ్మవలెను.

ఇట్లు
వేములపల్లి రాజరత్నమ్మ
7-2-1944

అలంపూరు ప్రజల అలజడి

(ఓ. వి.)

అలంపూరు తాలూకాలో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘము దిద్దిదర్శాలాద్వారా ప్రవేశించు చున్నది. ఇచ్చట హిందూ ముస్లిములలో ఐకమత్య ముండెను. కాని గతసంవత్సరం రథోత్సవం ఆగి పోయెను; దానికి ముసల్మానులయొక్క దుష్కర్మమట! అదియట్లుండగా యీ తాలూకాలో కొందరు ముసల్మానులు గతమాసమందు రాయచూరులో జరిగిన ఇత్తెహాదుసభకు వెళ్లిరి. అచ్చట ఒక తీర్మానమును పెట్టించి దానిపైమాట్లాడిరి. అదేమనగా అలంపూరులోని దేవళాల కమిటీలో ముసల్మానుల సభ్యులుండవలెను అనిరి. ఎందుకనగా దేవాలయావరణలోనే మస్జిదులున్నవి. అక్కడనే యురుసు జరుగును, అట్టి ఉరుసు ముస్లిములకే కమిటీలో కూడా హిందూసభ్యులు సరాసరి సగం సగం ఉండవలెను. ఎందుకనగా గోరీల ప్రక్కనే దేవళాలున్నవి కాబట్టి! మరియు గుళ్లలో ఒక అసుర్ ఖానా యున్నదట. అది హిందువుల వశంలో ఎందుకున్నదయ్యా అని మా తాలూకా ఇత్తెహాదువారు తర్కించుచున్నారు. వారికింకా అనుభవం చాలదు- హిందువులు చాలా ప్రాంతాలలో శిథిలమైయుండి, పెట్టించి యిరసాయలిచ్చి సేవలు చేయించుచూ వచ్చినారు. ఇటువంటి ఇత్తెహాదువారి తర్కం ప్రజలమైతర్యాలకే హిందువుల కడుపెద్దలచేయించిన కీర్తను వదలివేయు చున్నారు. కీర్తనందుగలో హిందువులు పాల్గొనుట చాలాతక్కువైంది. ఇంకా వద్దంటే ఆకాశ మండియూడా మానుకొంటారు. మరగల్లు ఆషుర్ఖానాను ముసల్మానులు తీసుకొనవచ్చును. దాని నేర్పాటుచేయించి హిందువుల ఇచ్చుటన్నీ తెక్కపెట్టే బాపను ఇచ్చివేయవలెను. ముదుగల్లుకు అలంపూరు కేమిసంబంధము. మసీదుల కమిటీలలో హిందువులను పెట్టండి అని అలంపూరుహిందువులు కోరతేదు కదా మస్లిములు మూర్తిపూజల కమిటీలో ఉండియేమిచేస్తారు. కాఫిర్ల బుత్పరస్తీకి దోహదమిస్తారా? లేక మాన్పిస్తారా? కావున ఆలోచనలేని తీర్మానమును రాయచూరులో ఇత్తెహాదు పెద్దలెట్లు ప్రవేశపెట్టిరో తెలియదు! కాని అలంపూరుతాలూకా హిందువులు అలజడి పొంది తాలూకాక్రమమంతటా సామరస్యము చెడిపోవునని తలపోస్తూనారు తాలూకాదారు సుపేదారు, మరిగా భాధికారి కంపినారు. హిందువుల ఒప్పుకోంటే కమిటీ మస్లిములకు పెట్టుతారని తాలూకాదారుగారన్నారని వదంతి. ఈ ఇత్తెహాదు తీర్మానాన్ని అంగీకరించే హిందూప్రబుద్ధులీ తాలూకాలో ఇంతవరకెవ్వరున్నూ కానరాలేదు!

వివాహము

గత ఆదివారమురాత్రి వరంగలులో శ్రీ అక్కిపల్లి జానకిరామరావుగారి కుమారులగు శ్రీ నరసింహారావుగారికిని, శ్రీయుత హర్కారా వెంకట శ్రీనివాసరావుగారి కుమార్తెయగు ఆ॥ సౌ॥ అంబా బాయమ్మగారికిని వివాహము అతివైభవముగా జరిగెను. శ్రీమాన్ హనుమంతరావు, కొండా వెంకటరంగారెడ్డి, ఎం. ఏల్. రావు, జనార్దనరావు దేశాయి, ఇ. సీతారామరావు, గంది శ్రీనివాసరావు, ప్రతాపరెడ్డిగార్లు మున్నగు ముఖ్యులు నగరము నుండి వచ్చిరి- స్థానికాధికారులును, బంధువర్గము రాపును వచ్చిరి.

వైశ్యస్త్రీ పునర్వివాహము.

జోగిపేట.

శ్రీస్వభానునామ సంవత్సరమాఘ శుద్ధరాత్రి తెనుంగులకు సికింద్రాబాదునుండి శ్రీమాన్ పింగారం దామోదరం గుప్తవైశ్యసేవాసమితి గౌరవకార్యదర్శిగారు శ్రీమాన్ డి. రామరావుగారు శ్రీమతి రామలక్ష్మిగారు మరియు పెండ్లికూతురగు శ్రీమతి సరస్వతీదేవిగారు. టూరింగులో విచ్చేసిరి. ఆర్యసమాజము కార్యకర్తలు సభ్యులు మరియు బాలంటీర్లు, వాయిద్యములతోను తుపాకులు ప్రేల్చుచు పెద్దలగారు నుంచిస్వాగతమిచ్చిరి. కుమారు మాదవంతల ప్రముఖులు పాల్గొనియుండిరి. మరు నాడుసాయంత్రము శ్రీలక్ష్మణయ్య అధ్యక్షతన విశాలమైన పెండాల్ లో శ్రీచిదిర వెంకన్నాగం శర్మమరియు, శ్రీ వెంకటేశ్వర మున్షీ మరియు శాస్త్రి మొదలగువారు ఆర్యసమాజము వారిచేమహావైభవముగా శ్రీ పెండుకు రామయ్య గుప్తగారికి శ్రీసరస్వతీదేవిగారికి వివాహముజరిపించబడెను. కోమటి యిండ్లలో మున్పుయిండ్లవారు యీపునర్వివాహవిందులో పాల్గొనెటందులకు సమ్మతించి కరపత్రములు వ్రాసియిచ్చిరి. తర్వాతపువ్వుబహుళ మంచు కొనిపొయ్యి వైశ్యనాధం గారిగృహమున జరిగిన విందులో ఐదు సంవత్సరములనుండి బహిష్కరింపబడిన మాతె రాఘవగుప్తగారిని, అంద రిసమ్మతములో స్వీకరించిరి, విందులో శ్రీవారు పాల్గొనిరి.

అమ్మంతాలూకా రఘునాథపాలెం ఐండ్రీసు ఆర్యసమాజ ప్రాథమికసభ్యులు సమావేశము జరిపి గ్రామకమిటీని స్థాపించిరి.

Ze Zelle

ఈసంవత్సరము పదకొండవ ఆంధ్ర మహాసభ జరుపకూడదని ఆంధ్రమహాసభ అధికారవర్గము వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దానికి ఆహారసమస్యయొక్క తీవ్రతను సాకుగా చూపుచున్నారు. పనిచేసేవారికి ఆహారసమస్య లెప్పుడు అడ్డురాదు. పదవమహాసభ తరువాత ఇప్పటివరకు ఆహారసమస్యా పరిష్కారముకొరకు ఆంధ్ర మహాసభ అధికారవక్షమువారు ఏమిపని చేసినారని మేము ప్రశ్నిస్తున్నాము. ఇంతవరకు ఏమి చేయనటువంటివారు ఇకముందేమిచేస్తారని పదవ ఆం. మ. జరిగినతరువాత ఎక్కడివాళ్ళక్కడ ఏమిపనిచేయక చేతులుకట్టుకొని కూర్చున్నారు ఆహారసమస్య యొక్క ఇప్పుడు వాదములో చూపబడుతున్నంత ఆతురతయే నిజంగావారికుంటే ఏమిపని చేయక ఎందుకు కూర్చున్నారు. ఇప్పుడు ఆంధ్రమహాసభ ఎన్నికలు ఆసన్నరాగా ఆకస్మాత్తుగా ఈ ఆతురత రేర్పడింది. ఇప్పుడైన ఎన్నికలు మహాసభను నిలిపివేయుటకే ఈ ఆతురత చూపెట్టబడుతున్నదే కాని ఆహారసమస్యా పరిష్కారముకొరకు కాసంతైన పనిచేయడంలేదనేది దేశీయులకు బాగుగా తెలియును. నిజంగా ప్రజాసేవకత్తగల కార్యకర్తలు ఈసంవత్సరమహాసభకు సభ్యులను చేర్పించడం స్థానికకమిటీలను స్థాపించడం వాటిని నడిపించడం మున్నగుసంస్థ నిర్మాణము కార్యక్రమముతో పాటు, ప్రజలెదుర్కొనుచున్న సమస్యలు ముఖ్యంగా ఆహారసమస్య చక్కదిద్దేందుకు నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు. వారికి సంస్థా నిర్మాణ కార్యక్రమము వలన ఆహారసమస్యనుకూడ పనిచేయడంలో ఆటంకం అగడంలేదు పైగా ఆహారసమస్యాపరిష్కారానికి సంస్థానిర్మాణ మవసరమగుచున్నది. ఇప్పుడు ధాన్యంవసూళ్ళ సందర్భంలో రైతులకు కలుగుచున్న కష్టనిష్టూరములనుగూర్చి ప్రత్యేకశ్రద్ధ తీసికొని రైతులకు అవసరమైనసహాయ్యము చేస్తున్నారు ఈపనిచేస్తున్న కార్యకర్తల్లో అత్యధికులు కమ్యూనిస్టులు ఆరెస్టులకుగూడ గురిఅవుతున్నారు. అయినా పట్టువదలక పనిచేస్తూనే ఉన్నారు, కార్యకర్తలు కేవలం ఎన్నికల దృష్టితో పనిచేయుటం లేదు కొనసాగిస్తున్న నిరంతర కార్యక్రమములో ఎన్నికలు ఒకభాగంమాత్రమే. ఎన్నికలు ఆహారసమస్య మొదలగు తక్షణ కార్యక్రమానికి అడ్డురాకపోవడమేగాకుండ దానికి చక్కనిబలం సమకూర్చుతవి. కార్యక్రమం బాగుగాసాగించడానికి, సంస్థ బాగుగాబలపడడానికి ప్రజలసేవ చేయుటానికి దానికింక అధికమైన బలసామర్థ్యాలు కలగడానికి స్థానిక సంఘాలస్థాపన ఎన్నికలు జరుపడం అవసరమైవుంది దీనివలన ప్రజలు నిజంగా సేవచేస్తున్నవారెవ్వరో గుర్తించి ఎన్నుకొంటారు. అట్లుపనిచేసేవారు ఎన్నుకోబడితే కార్యక్రమం చక్కగాసాగుతుంది. సంస్థ నిర్మాణం బలపడుతుంది. సంస్థయొక్క అన్ని యంగాలు శక్తివంతంగా పనిచేస్తవి. అప్పుడు ఆంధ్రమహాసభ ప్రజలకు వారి సమస్యలన్నిటిని ముఖ్యంగా ఆహారసమస్యవిషయంలో సమర్థనీయంగా సహాయముచేయ గలుగుతుంది ఇప్పటిపరిస్థితుల ననుసరించే ఆహారసమస్యా మున్నగు అన్ని విషయముల లోను పదకొండవ ఆం.మ.లో ప్రజల అభిప్రాయానుగుణ్యమైన కొత్తనిర్ణయాలు తీసుకోవడంగూడ అవసరం, ఎన్నికలు మహాసభ జరుగడంవలన పైలాభాలన్నిగాక ప్రజలలో కార్యకర్తలలో నూతనోత్సాహం పుట్టుదల కార్యదీక్ష బాగుగాకలిగి మహాసభకు ఉన్నతస్థాయికి దారితీస్తుంది. ఆహారసమస్య క్లిష్టంగాఉన్న కాలాలలోగూడా మహాసభలు జరుగుతూనేవున్నాయి. ఇక్కడకూడా సులభంగానే జరుపవచ్చును

ఇట్లు ఏవిధంగాజూచిన ఈసంవత్సరం ఎన్నికలుజరిగి ఆం.మ. సభ జరుగడం సంస్థకు ప్రజలకు దేశానికి శ్రేయోదాయకం ఇప్పుడేజరుగగూడదని చెప్పేవారు సంస్థయొక్కయు ప్రజలయొక్కయు క్షేమాన్నికోరేవారు కాజాలరు- పనిచేయనివారే అట్లుంటారు. ఈసంవత్సరం ఇప్పటికి దాదాపు ఇరువదివేలసభ్యులు చేర్పించబడినారు. దాదాపు రెండువందల స్థానిక సంఘాలు నూతనంగా స్థాపించబడినవి-గతసంవత్సరం పదమూడువేల సభ్యత్వముమాత్రమే ఉండినది- కార్యకర్తలు ప్రజలెదుర్కొనిన సమస్యలను తీసికొని సంస్థా నిర్మాణ కార్యక్రమానికి సమన్వయించి పనిజేయడంవలననే ఈయభివృద్ధిని సాధించగలిగినారు- ప్రజా సమస్యలనుతీసుకొని పనిచేయపోతే ఈ అభివృద్ధిని సాధించలేకపోయేవాండ్లము. సంస్థా నిర్మాణము బలపడుటమువలనగూడ ప్రజాసమస్యలను తీసుకొనిరేపు పనిచేయగల్గినాము- ॥ ఈరెంటికి అవినాభావసంబంధమున్నది కాబట్టి ఎన్నికలుజరగటం వలన కార్యక్రమం కుంటుపడుతుందనిచెప్పేవాదానికి అర్థంలేదు. ఇక ఎందుకు ఈవాదాన్నిసృష్టించి ఎన్నికల నాపివేసి ఆంధ్రమహాసభను జరుగకుండ చేయాలెనని ప్రయత్నిస్తున్నారు తామేమియుపని చేయలేదు గనుక అధికారపక్షంవారు ఎన్నికలు జరిగినట్లయితే తాము ఓడిపోతామని భయపడుచున్నారు-అధికారపదవులు ఊడిపోతవని భీతియేర్పడినది. అందుచే-అధికారాన్ని తమచేతులలో అట్టిపెట్టి ఉంచుకోవడానికి ఈ యుక్తమపద్ధతి అవలంబించి మహాసభయొక్క నిర్మాణానికి, అభివృద్ధికి భంగం కలుగజేస్తున్నారు- ఈదర్యా అభివృద్ధి నిరోధకము, నిరంకుశము- ఇది ప్రజాస్వామిక మూలసిద్ధాంతాలకే భంగకరము- దేశీయులు దీనిని సహించకతప్పక ఈ సంవత్సరము మహాసభ జరిగేటట్లు మాడాలె స్థాయిసంఘము సమావేశము కానున్నది. స్థాయిసంఘసభ్యులు ప్రజాస్వామిక సిద్ధాంతాలకు భంగకరమైన యిట్టి చర్యను సహించక ఈసంవత్సరము ఆంధ్రమహాసభ జరుగునట్లు తీర్మానముచేస్తారని నమ్ముచున్నాము

రాజీ నారాయణరెడ్డి,బి. ఎల్లారెడ్డి,

ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి.

[చాలా సంగ్రహముగా వ్రాస్తే ప్రచురింపగలమని యెరుగవలెను: గో-ప]

ఈజ్యవరినాడు అఖిలభారతస్వాతంత్ర్య దినం జరిపిన సందర్భంలో బొంబాయిలో మంది స్త్రీలకు జైలుశిక్షా అపరాధం లేకుండేవారాల జెయిల్ శిక్షయివ్వగా వారుజెయిల్ శిక్షనే పసందు చేసి జెయిలుకు వెళ్ళిరి.

బెంగాలులో నిమిద్నాపూరుమున్నగుజిల్లాలో కొంతకాలం క్రిందట తుపాను వచ్చెను దానిలోన ౧౫౦౦౦మంది చచ్చిరి.౭౦లక్షల పశువులు చచ్చెను నాలుగున్నర లక్షలగుడిసెలు యెగిరి పోయెను ౫కోట్లరూపాయిల పంటనాశనమయ్యెను.

వాడండి

"సింవెక్సు"

వస్తువులు

"బాక్ మినార్" బ్రాండు



అన్నిచోట్ల అమ్మబడును—

జెన్యూన్ డి.బి. లిన్సీడ్ ఆయిల్, ఫర్నీచర్ పాలిష్ పెయింట్లు, వార్నిష్, ఫినైల్ టర్పెంటైన్ మొదలగునవి.


సోల్ ఏజంట్లు —

నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్

61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

ఫోన్ నెం. 1527

B N. Publicity]



నూతన ఫిల్ముల రికార్డులు

పృథ్వీవల్లభ్, రామరాజ్, మొహబ్బత్, ఇషార, సవాల్, సహారా, శకుంతల, తాన్‌సేన్ మొదలగు చిత్రముల రికార్డులు వచ్చియున్నవి — తొందరగా విచ్చేసి వినండి.

ఇవిగాక రేడియో, గ్రామఫోనుల రిపేరీలకై మేము ఎల్లప్పుడు సంసిదులమై యున్నాము.

బి.జి. చిమల్గి

చారస్తా కింగ్‌కోటి, ఆబిడ్‌రోడ్డు-హైదరాబాదు

శాఖ.—కేసరీబిల్డింగ్ నిజాంషాహీరోడ్ మరియుచౌరస్తా, గౌలిగూడ.

ధాన్యగ్రహణ శాసనం

(ఖమ్మంమెట్టుతాలూకా ఆంధ్రమహాసభ కార్యదర్శి ఈక్రిందిప్రకటన చేసినారు. విషయాలందరికీ తెలిసినవే. అయినను మరొకమారు సంగ్రహముగా జ్ఞాపకముంచుకొనుటకు పాఠకులకు ప్రకటించుచున్నాము. గో.ప)

తెలంగానాలో కాస్తుఅయిన యకరంగకి తరీ అయినచో ౩మణుగులు, ఖుష్కీ అయిన అర్ధమణుగుచొప్పున ధాన్యం ప్రతికాస్తుకారు ప్రభుత్వమునకు యివ్వవలయునని ప్రభుత్వమొక శాసనం చేసింది.

ప్రభుత్వశాసనంలో అనేక లోపములున్న మాటవాస్తవం. రైతులవద్ద ధాన్యంకొనే ధరలు చాలాతక్కువగా వున్నవి. ప్రభుత్వాధికారులు రైతులను అనేక చిక్కులు పెట్టడానికిగూడఅవకాశములున్నవి. ప్రభుత్వమిచ్చేధరలు హెచ్చించుటకు ఇతరలోపములు సవరించుటకు ఆందోళన చెయ్యాలి

ధాన్యం వసూలు చేయుటలో ప్రభుత్వపు నియమములు

(౧) కాస్తుకారుతో ధాన్యము వసూలుచేయుటకు విధిగా గ్రామాలలో ఒక కమిటీ ఏర్పడును. కమిటీలో పటేలు, పట్వారీలతోపాటు గ్రామస్థులనుండి ఎక్కువలో ఎక్కువ ఆరుగురు సభ్యులు వుందురు.

(౨) పంటలు కోతపసు సందర్భమున గ్రామ కమిటీకి కాస్తుకారు తాను యివ్వు ధాన్యమును కమిటీ నిర్ణయించే స్థలమున యిచ్చి రసీదుతీసుకొనవలయును.

(౩) తెలంగానాలో వడ్లుమగకి రెండు మణుగులు లేక బియ్యంఒక్కమణుగు మరియు యితర ఆహారధాన్యములు యగకి అర్ధమణుగు చొప్పున కాస్తు అయినంతమట్టుకు మాత్రమే ఇవ్వవలయును

(౪) పటేలు పట్వారీలు కోతలుకాకపూర్వమే ఒకతక్తాతయారుచేసి రైతులు పండించిన ఆహారపైరుల వివరములు కాస్తుకారు యెంత ధాన్యము యివ్వవలసినదీ తేల్చి రైతులకు తెలుపవలెను.

(౫) గ్రామకమిటీలు కాస్తుకారువద్ద తీసుకున్న ధాన్యమునకు రసీదుయిచ్చి ధరకూడా సమోదు చేయవలయును.

(౬) (౧) వసూలుకావలసినధాన్యమును నిర్ణయించుటలోను, వసూలుచేయుటలోను స్వాధీనపరచుటలోను కమిటీయొక్క తప్పిదమువల్లప్రభుత్వమునకుకాని, లేక కాస్తుకారునకు కాని నష్టము కలిగినచో కమిటీసభ్యులపై బాధ్యతయుండి వ్యవహారము నడిపించబడును.

(౭) ఈనియమములుఅతిక్రమించినచో మూడు సంవత్సరములు జైలుశిక్ష విధించబడును. మరియు జరిమానాకూడా చెల్లింపవలసియుండును.

(౮) వ్యక్తులను, వర్గములను యీనియమములనుండి మినహాయింపుచేయు నధికారము సదరు నాజిరసమకు వుండును.

(౯) ప్రభుత్వమువారు తీసుకొనుటకు నిర్ణయించిన ఆహారధాన్యముల వివరములు —

౧ వడ్లు ౨బియ్యం౩గోధుమలు, ౪ జొన్నలు, ౫సజ్జలు, ౬కైరులు. ౭ మరియు యితర చిన్న గింజలు.

(౧౦) విధిగాయివ్వవలసిన ధాన్యముల విషయమున జిల్లా,తాలూక్దారల ఆచరణలో తమ వుచితజ్ఞత నుపయోగించుటకై అధికారము యివ్వడమైనది.

పంటలు అర్ధమాహాయికన్న తక్కువపండినచో ఎకరమునకు యివ్వవలసిన ధాన్యములో ప్రభుత్వమునకు సగముమాత్రమే యివ్వవలయును పంటనాల్గణాలకన్న తక్కువపండినచో కాస్తుకారు ధాన్యమునివ్వ నవసరము లేదు.

యీవిధముగా సౌకర్యములు యిచ్చుటలో గ్రామకమిటీలు పూర్తిగా పరిశీలించవలయును. సౌకర్యములిచ్చుటకు ఏర్పడిన కారణములను తహసీల్దారులకు తెలుపవలయును, తహసీల్దారు ప్రతివిషయమును విచారించి తుదిపరిష్కారము చేయువరకు యిటువంటి కాస్తుకార్లనుండి ధాన్యమును తీసికొనుట ఆపివేయవలయును కావున ధాన్యం పండని కాస్తుకార్లుకొని తెచ్చి తాముయివ్వవలసిన ధాన్యమును యివ్వవలయునన్న సమస్య కలుగనేకలుగదు.

సజ్జలు, మొక్కజొన్నల విషయం ప్రత్యేక ఆజ్ఞలు

కమర్షియల్ కార్పొరేషన్ సంఘమునకు లేక వారితరఫున నియమింపబడిన ఏజంట్లకు మాత్రమే సజ్జలు, మొక్కజొన్నలు అమ్మవలయును.

ఈరెండు ధాన్యముల ధరలు సదరునాజిరసమగారు నిర్ణయించుప్రకారంయివ్వబడును. ఈనియమములను భిన్నంగావర్తించిన శిక్షకు పాత్రులగుదురు. మొక్కజొన్నలు సజ్జలు పదిమణుగులకు మించిన ధాన్యమమ్మినచో, కొనుపురో, (పెద్ద విక్రయం) అనిపించుకొనును. పదిమణుగులకు తక్కువసజ్జలు, మొక్కజొన్నలుకొని అమ్ముకొనుటకు అక్షేపణయుండదు.

లైసెన్సులు

(౧) కాస్తుకారుగాని పట్టేదారుగాని ౧౦౦ లకన ప్రయొక్కవసర్కారీరకంచెల్లించునట్టిభూమిపై తాను స్వయముగా కాస్తుచేసి లేక కౌలుదారు వల్ల కాస్తుచేయించి ధాన్యమునిలువచేసినచో తహసీలులో లైసెన్సు పొందవలయును.

(౨) లైసెన్సుపొంది, ధాన్యము నిలువయుంచు ప్రతికాస్తుకారు ప్రతినెలాఖరున నిలువయుంచిన ధాన్యములోనుండి రొజుతఖర్చు(అయినదీ,మిగిలినది మిగిలినదీసిలకుతీసి, నమూనాప్రకారం తక్తా మాత్రము తహసీలుకు పంపవలయును.

(౩) ఈవిధముగా లైసెన్సుపొందిన పట్టేదారు, కాస్తుకారు, తాము నిలువయుంచినకోటాకు యిజాజతునామాలు యిచ్చు అధికారిగాని తహసీల్దారుకాని, యింకొకయెవరేని అధికారము పొందిన అధికారిగాని ధాన్యము తనిఖీ జేయుటకు కోరినచో తనఖీ చేయించవలయును. రిజిష్టర్లు, తక్తాలు మున్నగువాటిని పరిశీలించుటకై కోరినచో పరిశీలనకు చూపవలయును.

(౪) ఆహారపదార్థములను ప్రభుత్వము నిర్ణయించినధరకే విక్రయించవలయును.

(౫) ఆహార పదార్థములు అవసరము కలిగి ప్రభుత్వము కొనుటకు ఉద్దేశించి కోరినపక్షమున నిర్ణయించబడినధరలకు ప్రభుత్వమువారు యేర్పాటుజేయు లాభములపైన ప్రభుత్వమువారికి విక్రయించవలయును.

(౬) లైసెన్సుపొందిన కాస్తుకారు, లేక పట్టేదారుగాని యీవిధముగా విక్రయించుటకు నిరాకరించినపక్షమున ప్రభుత్వమువారుపూర్తి ధాన్యమును గాని, లేక అవసరమున్నంతవరకుగాని పైన తెలిపిన ధరల ప్రకారం ఆహారపదార్థములను ప్రభుత్వమువారు హస్తగతము చేసుకొనవచ్చును

(౭) దీనికిసంబంధించిన నియమాలను అతిక్రమించినచో లేక లైసెన్సుకు భిన్నముగానర్తించినచో లైసెన్సు రద్దుచేయుటయేగాక మొత్తం ఆహార పదార్థములను ప్రభుత్వమువారు తమ స్వాధీనము చేసుకొనవచ్చును. మరియు శిక్షాస్మృతిప్రకారము నేరారోపణకూడా గావించవచ్చును.

(౮) లైసెన్సులు ఫీసు లేకుండా వుచితముగా యివ్వబడును.


(౯) దరఖాస్తులు యేర్పర్చబడిన నమూనా ప్రకారం వివరములను పూరించి తహసీలులో పేషుచేయవలయును. లైసెన్సులు యిచ్చుటకు నిరాకరించినను లేక యితరవుత్తరువులు యివ్వబడినను వాటిమురాఫా తాలూకుదారీలో చేయవచ్చును

(౧౦) లైసెన్సుపొందుటకై నిర్ణయింపబడిన ఆహారధాన్యముల వివరములు — వడ్లు, బియ్యం. గోధుమలు, జొన్నలు సజ్జలు, శనగలు, పెసలు మరియు యితరచిన్నగింజలు,సిరిశనగలు, కందులు, అనుములు,బొబ్బర్లు [అలచందలు] అంకలు మినుములు, బట్టుగాండ్లు [బటానీలు] మరియు వీటి పప్పు పదిమణుగుల ధాన్యమునకు మించిన నిలువ యుంచుకొనని కాస్తుకారుకు యేలాంటినిబంధనలు లేవు కాని పదిమణుగులకుమించి యేబదిమణుగుల వరకు నిలువయుంచుకొను : కాస్తుకార్లు స్థానిక పటేలు, పట్వారీలకు తమవద్దనున్న స్టాకులను తెలుపవలయును.

ప్రథమప్రతాపరుద్రుని జాతకము.

శ్రీపండిత పెండ్యాల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు.

నాకదనుండిన కొన్ని తాళపత్ర గ్రంథములను పరిశీలించుచుండగా నొక పుస్తకపుపై భాగమున పైకేతుతో నీజాతకమిట్లు వ్రాయబడెను.(తాళపత్రగ్రంథము ౧౭౪౫సంవరమున వ్రాయబడినది)



శాలివాహన శకాబ్దః౧౧౩౪ఆంగీరస. సం.ర. చైత్రశుద్ధ పంచమీగురువారం రాత్రి౨౫ఘడియల మీద మహారాజశ్రీ ప్రతాపరుద్ర మహారాజుగారి జననం.

ఈజాతకమునందు రెండుసందియములు కలుగుచున్నవి. ఇప్పటినుండి వెనుకకు లెక్కింపగా శ. ౧౧౩౪అనగాక్రీ. శ. ౧౨౧౨సం॥ర మగును. మరియు శ్రీయుత చిలుకూరివీరభద్ర రావుగారు ఆంధ్రుల చరిత్ర రెండవ భాగమున ప్రథమ ప్రతాపరుద్రుడు క్రీ. శ. ౧౧౯౬సంవరమువరకు రాజ్యము నేలినటుల వ్రాసిరి. అటుపైవచ్చుదినొందు నాటికిప్రతాపరుద్రునకు౧౬సం॥ రముల వయస్సుండును. గురుకనులు కొన్నిమాసముల హెచ్చుతగ్గులో ౧౨-౩౦సం॥రములకు దప్పకన్ని రాసులను తిరుగుచును శకాబ్దము లాప్రకారమెసరి పోవుచున్నవిగాని "ఆనందస॥ర.ము సరిపోవుటలేదు. ఆనందసం॥రము నాంగీరసమారుగ వ్రాసినను, పైశకాబ్దము లానందకు సరిపోవు చున్నవి.) చైత్ర శుద్ధములో నెప్పుడును శుక్రుడు కన్యరాశిలోనుండడు. ఇదిపెద్దసందియము.ఒకవేళ శు.శ.అనునది పొరబాటున తలక్రిందుగాపడినదనుకొని ౧౧౧౦సంవత్సరము ఆంగీరసలో జననమనుకొనినను గురుడప్పటికి కుంభరాశిలో నుండునుగాని,కర్కాటకమునందుండడు. ఈసంగతులెటులుండినను ౧౧౪౬శాబ్దమునాటికి రాహుకేతువులను జాతకములలో వ్రాయుటలేదనిపై జాతకమున రాహుకేతువులనువ్రాయనందున వ్యక్తమగుచున్నది.

ఈజాతకము పత్రికాపాఠకులగు జ్యోతిష్కులాచర్చించి యిదిచారిత్రకోప యుక్తము గాననిర్ధారించెదరుగాక —— ——

స్థాయిసంఘ ప్రకటన

ప్రభుత్వ నూతనశాసనాలగురించిన తెనుగుప్రకటనలు

యుద్ధపరిస్థితులవల్ల ఏర్పడిన సున్నితపరిస్థితుల ను చక్కబెట్టుటకై ఆహారధాన్యములను కంట్రోలు చేయుటకై ప్రభుత్వమువారు గావించిన వివిధ నియమాలను ఎప్పటికప్పుడు తెనుగులో తర్జుమా చేసి, స్థాయిసంఘమునుండి పత్రికలలో ప్రకట నలు గావించడమే కాకుండా, కరపత్రాలుకూడా వేయించి జిల్లాకమిటీలు, స్థానికకమిటీలద్వారా దేశీయుల కందజేయబడుచున్నవి. ఈనియమాల తో దేశీయులకు అందరికిని, ముఖ్యముగా గ్రామ జీవితముగల ప్రతివారునికి ఏదోవిధముగాసంబంధ మున్నది దేశీయులకు గ్రామీణులకు కరపత్రాల వల్ల తెలుపుటయేకాకుండా, ఈపనిని మహాసభ యొక్క నిర్మాణపధంలో ముఖ్యాతిముఖ్యమైనది గా భావించి ఉపోద్ఘాతసభలద్వారాను, విరివిగా ప్రచారముద్వారాను, ఈకొత్తనియమాల సారాంశము వెల్లడి చేయుచున్నది.

కొందరుకార్యకర్తలు వ్యక్తిగతముగా ఈకొత్త నియమాలకు సంబంధించిన కరపత్రాలను తెనుగులో తాము స్వతంత్రముగా అచ్చువేయించి పంచుచున్నట్లు తెలిసినది, తెలంగాణాకేకాకుండా మొత్తము రాష్ట్రమునకు సంబంధించిన విషయా లలో స్థానిక కమిటీలు కాని, కార్యకర్తలు కాని తాము స్వతంత్రించి, తర్జుమాచేసి, ప్రచారము నకై, పంచిపెట్టుట మహాసభ అవలంభించుచున్న పాలసీకి భిన్నమైనది గావుటచేకూడ సంభవించ వచ్చును. ఆహారధాన్యాలు ఇతరఆవసరపువస్తువు ల, ప్రభుత్వమువారిచే వెలువరచబడునియమాలను తెనుగుతర్జుమాద్వారా దేశీయుల కందజేయు బాధ్యత స్థాయిసంఘము తనపైననే తీసికొనినది. ఈ పనులలో స్థానికకమిటీలు మరియు కార్యకర్తలు తాము స్వతంత్రించి, కరపత్రాలుముద్రించుట ఉచి తముకాదని తెలుపుచున్నాము.

స్థాయిసంఘమునుండి పంపబడు కరపత్రాలు ఆయా స్థానికకమిటీల అవసరాలకు పూర్తికాని చో, మాతో పునర్ముద్రణను కోరవచ్చును. కాని కనీసము మా అనుమతిపొందియైనా పునర్ముద్రణ గావించుకొనుట ఉచితము. అన్ని స్థానికకమిటీలు ఈవిధానమును సరిగా పాటించుదురని నమ్ముచు న్నాము. జిల్లాకమిటీలు తమతమ క్రింద ఉండే స్థానిక కమిటీలకు తగుసలహాతో సహాయమునొసగ వలసిన ప్రార్థనము.

స్థాయిసంఘము, సుల్తాన్ బజారు, హైద్రాబాదు — మ. రామచంద్రరావు కార్యదర్శి

గ్రంథాలయములు—ఉచితగ్రంథదానము

పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు వాస్తవ్యులు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠమువారు కె. శ్రీ. కల్లూరి సూర్య నారాయణరావుగారి దానశాసనమునమసరించి ప్రచురించి ఆంధ్రగ్రంథాలయములకు ఉచితముగ పంచి పెట్టదలచిన గాంధీమహాత్ముని దక్షిణాఫ్రికా సత్యా గ్రహచరిత్ర 2 భాగము అచ్చయి చాలకాలమైన ది. కావున ఈ గ్రంథాలయములో ... జాబితా ... గ్రంథాలయములకు వీరు పంపియుం డలేదు ... జాబితాను మీము పంపవలసియున్నది. కాన హైదరాబాదు రాష్ట్ర మున ఉన్న గ్రంథాలయముల వారందరు ... తమ గ్రంథాలయముల కార్యక్రమము ... సహా కార్యదర్శి శ్రీ ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము, విజయవాడ (వయా) ... కుమారి ... పై ప్రస్తా వన ... వారు ... చున్నాను

ఆంధ్రగ్రంథాలయ సంఘము కార్యదర్శి

పాతూరి నాగభూషణం

(బెజవాడ ... 6—2—44)

... ప్రవాస శిక్ష

లక్నో, ఫిబ్రవరి — ... నెలక్రిందట ... పోలీసు కానిస్టేబిలును హత్యచేసినందుకై వేయబడిన దావాలో మురాదా బాదు సెషన్సు జడ్జియగు యస్. బి. చంద్రమణిగారు ... కు ... ప్రవాస శిక్షవిధించిరి. ... వారలువదలిపెట్టిరి. (అ.ప్రె)

బట్టలధరలు

హైదరాబాదు ... బట్టలధరలు ... హైద్రా బాదు ... ప్రకటించినారు. ఆట్లువారు ... గ్రహించవలెను. అట్టి ... ప్రకారం ... లెక్క వేసుకొని ... వలెను. ... మారకం ఎక్కువగాలేదు. ఎందుకంటె ... రైలు ఖర్చులు కూడా చేరినవి.

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరునెలలకు ,, 3-10-0 ,,
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా 6 రూ
విడి ప్రతిక 0-1-6
పాత ప్రతిక వెల ప్రత్యేకము

Vol. 18 — 77

గోలకొండపత్రిక
Golkonda Patrika

Published on every Monday and Thursday· Hyderabad· Dn·

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

14—2—1944

స్థాయిసంఘ ప్రకటన.

వర్తకులువద్దగారా పంపవలసిన ధాన్యములనిలకు తఖ్తాలు.

ప్రభుత్వమువారి ఆహారకార్యదర్శి దఫ్తరు నుండి లైసెన్సులు పొందినవారు తహసీలుకు పంప వలసిన నిలవల తఖ్తాల విషయమున ఈ క్రిందిహుకుంజారీ చేయబడినది —

ఆహారధాన్యముల, టోకు క్రయవిక్రయాదులు చేయుటకు లైసెన్సులు పొందిన వారైనను, లేక టోకు అమ్మకమునకు ధాన్యమునునిలువఉంచుటకు లైసెన్సులు పొందినవారైనను, (3)వపరువర్థి తరువాత ప్రతివారమునకు అయిన, గతవారమున ఉన్న ధాన్యపునిలువ, మరియుక్రొత్తగా తమకు వచ్చినధాన్యములను, అమ్మితీసివేసిన ధాన్యములను తెలుపుతఖ్తాలను తహసీలుకచేరిక పంపవలెను ఈతఖ్తాలెండవ వారముమగియుటకు రెండురోజులు మిగిలియుండగా తహసీలుకు అందవలెను

ఈతఖ్తాలు నెలనెలకుపంపుటకు చూపబడినసమూనాల ప్రకారంమే ఉండవలెను కాని ఈతఖ్తాలలో నెలకు బదులువారమని వ్రాయుట చాలును.

నోటు — పెద్దకాస్తుకార్లు పెద్దవర్తకులు తమ వద్దఉన్న ధాన్యము, ఖర్చుఅయిన ధాన్యమును నెల ఆఖరుతీలకు తీసి, ప్రతినెలలో తఖ్తాలు పంపుటకు (1)వ ప్రకటన(3)వ [illegible] ప్రభుత్వము వారుప్రకటించి యుండిరి [illegible] ఇప్పుడు సదరు శాఖ (కార్యదర్శి)గారు వారమునకొకతఖ్తా పంపు ముండవలెనని కోరి యున్నారు ఈక్రొత్తగా విధించిన ఆజ్ఞలవల్ల మొదటి హుకుములో నెలనెలకు తఖ్తాలను పంపవలసినకర్తవ్యము తొలగించబడ లేదు. వారమున క్రొత్తసారితఖ్తాలు పంపవేసేకాకుండా నెలకొకసారికూడా, పూర్వము వలెతఖ్తాలు పంపుతుండవలెను

ఆహారశాఖ కార్యదర్శి దఫ్తరునుండి [illegible] ఆర్డిబెహిష్తు తేదిన ఈక్రింద ఆహార ధాన్యముగురించి తమ (1)వనెంబరు ప్రకటన ద్వారా ఈక్రిందివిధముగా ప్రకటింపబడినది.

జొన్నలు, బియ్యము, గోధుమలు సజ్జలు, మొక్కజొన్నలు, శనగెలు కందులు (10)మణు గులు, లేక అంతకన్న హెచ్చుధాన్యము ఎవరి వద్దనైగాని ఉండినపక్షమున ఈ క్రిందివిధముగా తెలు

[అ] కాస్తుకారు మరియు ఇతరులందరు తమవద్ద నిలువ ఉండే ధాన్యముల మొత్తములను గ్రామాధికారులకు తెలుపుచుండవలయును

[ఆ] మారైటులు, లేక మండీలు లేకఅంగళ్ళలోను పట్టణాలలో ఉండేవారు తమధాన్యముల విషయమున, తాలూక్దారు నిర్ణయించే అధికారికి తెలుపుచుండవలయును

[ఇ] హైదరాబాదు పట్టణమునఉండేవారు తమధాన్యముల విషయము కొత్వాలుగారికి లేక వారునియమించుఅధికారికి తెలుపుచుండవలయును.

2 పైవిధముగా ప్రతినెల ఆఖరున తమవద్ద ఉండే ధాన్యముల నిలకను ముందునెల ఆరవ తేదీవరకు తెలుపవలెను అందులో ఏయేధాన్యము నుండి ఎంత, ఎవ్వరికి విక్రయమునకు తీసికొనిపోవుటకు నిశ్చయించబడినదియు, మరియు ఎంత ధాన్యము, ఏస్థలమునుండి, ఎక్కడికి కొనితేబడిన దియు వివరాలు చూపవలయును

3 పైవిధముగా తె పబడిన సంగతుల యదార్థమును తెలిసికొనుటకై గ్రామాధికారులతో తాలూకాల పక్షమున నియమించబడే అధికారాన్ని పట్టణములో కొత్వాలుగారిచే నియమించబడే అధికార్లు, ఇండ్లు కోటాలను పరీక్షించి, సోదా చేయవచ్చును

4 [అ] ఈనియమములప్రకారము తమతమ ధాన్యముల సంగతి యదార్థముగ తెలుపనివారో, లేక అసలే తెలుపనివారో, ఈనియమములను అతి క్రమించినవారగుదురు

(ఆ) ఈనియమములను అతిక్రమించినవారికి (3)సంవత్సరముల జేల్లుశిక్ష, లేక జుర్మానాశిక్ష లేక జుర్మానా రెండున విధింపవచ్చును.

వివరణ — ఈసంవత్సరము (3 వద్దె 1353ఫ లోజున ప్రభుత్వమువారు ఆహారధాన్యములగురించి, కొన్నినియమాలు జారీచేసి [illegible] లైసెన్సులు తీసికొను [illegible] విధింపబడినది లైసెన్సుల నియమాలు జారిఅయినపిదప, మాల్గుజారీ కార్యదర్శిగారు ప్రకటించిన (10)వ నెంబరు ప్రకటన అమలులోనున్నదా, లేక రద్దుఅయినదా అను సమస్య వస్తున్నది. 1353 ఫ- లైసెన్సుల నియమాల ప్రకారము పెద్ద కాస్తుకారు, గోల్ల వ్యాపారముచేయు వర్తకుడు, మిల్లు [illegible] చేయు వర్తకుడు, లైసెన్సులు తీసికొనవలెనని విధింపబడినది. ఈ మామూలుకాస్తుకారుచెందిన, ధాన్యము ను నిలువ ఉంచుకొనేవారు, చిన్నకాస్తుకారు, మరియు ఏవృత్తి లేక (10)మణుగులు లేక అంతకు మించి ధాన్యమును నిలువవుంచుకొనేవారు పటేలు పట్వారీలకు నెలమగిసినపిదప రెండవనెల (6)వ తారీఖువరకు క్రిందచూపిన నమూనా ప్రకారము తఖ్తాలు పంపుతుండవలెను. (తఖ్తాలలో గిరలు కొట్టుకొని యీక్రింది ఇండ్లు ఏర్పాటు చేసుకొన వలెను. (1)పేరు (2)వృత్తి (3)నివాసము (4) నిలువయున్న ధాన్యము (5) అమ్మకం వివరము (1) ఎ [illegible] కొన్నవాని పేరు (3) ఎక్కడికి పంపబడినది. (6) విక్రయంవివరము (1) ఎంత (2) అమ్మినవాని పేరు (3) కొన్నస్థలము (4)వివరము

(11)వ ఆంధ్రమహాసభ మరియు ఎన్నికలు

ఈసంవత్సరము (11)వఆంధ్ర మహాసభను ఆహ్వానించిన మెదకుజిల్లావారి ఆహ్వానమును,స్థాయిసంఘము అంగీకరించియున్నది మెదకుజిల్లావారుఆహ్వాన సంఘమునునెలకొల్పి, తత్కార్య నిర్వహణములో నిమగ్నులైయుండిరి ఇంతలో ఆహారధాన్యముల కంట్రోలుకై ప్రభుత్వమువారు జారీజేసిన వివిధ నియమాలు ప్రకటింపబడి అమలులోనికి రాబడినవి వీటి వర్షమున తెలంగాణాలో వివిధజిల్లాలలోని వివిధపద్ధతులు అవలంభింపబడినట్లు [illegible] కాస్తుకార్లు, వర్తకులు, తుదకు ఆంధ్రమహాసభ కార్యకర్తలే పలువిధముల ఇక్కట్లకు గురియగు చున్నవార్తలు స్థాయిసంఘమునకు తెలియవచ్చినవి మెదకుజిల్లావారు ఈ గాఢిస్థితిని తెలుపుచు, ఈపరిస్థితులలో (11)వ మహాసభ [illegible] సరియా లేదాయను సమస్య [illegible] కార్యనిర్వాహక సభకు [illegible] ప్రస్తుత [illegible] దృష్టియందుంచుకొని, ఈసంవత్సరము మహాసభయొక్క వార్షిక సమావేశమునకై కార్యకర్తలు, మరియు స్థానిక కమిటీలు [illegible] మహాసభ [illegible] కాని లేక ఎన్నికల పోటీ గానిడ యోగ [illegible] నూతన [illegible] విధానములను దేశీయులకు [illegible] గా తెలిపి, దేశీయులకష్టాలకు గురికాకున్నట్లు కార్యక్రమాన్ని నిర్మాణాత్మక పనులలో ముఖ్యమైనదిగాయెంచి కార్యకర్తలంతా పనిజేయుటే అవసరముగా తోచి(2)వపరువర్థినాడుసమావేశమైన కార్యకారిణీ సభ ప్రస్తుతము మహాసభ వార్షిక సమావేశమును ఆపియుంచుట ఉచితమనినిర్ణయానికి వచ్చినది

వర్కింగు కమిటీకి నేటినిర్ణయము (3,4)ఆర్డిబెహిష్తు తేదీలలో సమావేశమయ్యే స్థాయిసంఘము [illegible] పరచబడినపిదప,అది తుదిపర్యాయముగా ఎంచబడును మహాసభ నిర్జాపినచో ఎన్నికలు (స్థానిక కమిటీలు, స్థాయిసంఘ సభ్యులువగైరా) స్వతసిద్ధముగనే ఆగిపోవును—కాని మొత్తకమిటీలనుస్థాపించుటకు, ఏమి ప్రతిబంధక ముండదు క్రొత్తకమిటీల స్థాపనఎన్నికల ద్వారానేజరిగినను కమిటీల నిర్మాణముసంవత్సరము పొడుగుజరుగవలసినసాధారణ కార్యక్రమముకాబట్టిఆవిషయము మహాసభకు ముందుజరిగేఎన్నికలతో సంబంధముండదు.

ఎన్నికల సందర్భమునప్రాథమిక సభ్యులను చేర్పించు తుదితేది(30)వఇస్ఫందారు నియమింపబడియుండెను అతేదిమగిసినది కావున స్థాయిసంఘమునిర్ణయమును సవరించి,మహాసభ జరుగనీ జరుగకపోనీ, ఎన్నికలు జరుగనీ, జరుగకపోనీ, ప్రాథమిక సభ్యులను చేర్పించు తుదితేదీమాత్రము అయిపోయి సంపూర్ణ(3)వఇస్ఫందారు వరకుజేరిన ప్రాథమిక సభ్యులే మహాసభకు ఈసంవత్సరమునకు సభ్యులుగా [illegible] ఆయేసభ్యులు రెండవ సంవత్సరమునకుసభ్యులుగా నుండుదురు. కావున జిల్లా కమిటీలు ప్రాథమిక సభ్యులను రిజిస్టర్లను, పూర్తిజేసికొన వలయును స్థానికకమిటీలు తమతమ ప్రాథమికసభ్యుల పట్టికలు,మరియుప్రాథమిక సభ్యులరుసుము, దామాషాప్రకారముజిల్లా కమిటీలకుఅందజేసి, ఈలెక్కలను పూర్తిజేసి కొనవలయునని, స్థానికకమిటీలను, మరియు జిల్లాకమిటీలను కోరుచున్నాము.

స్థాయిసంఘసభసమావేశము

ది-3-4- ఆర్డిబెహిష్తు 1353ఫ- సరియగు [illegible] రములలో భువనగిరి (జిల్లానల్లగొండ) యందు స్థాయిసంఘసభ సమావేశమగుటకు, కార్యకారిణి సభచే నిర్ణయింపబడినది. స్థాయిసంఘ సభ్యులు ఏవేని తీర్మానములు ప్రతిపాదింపదలచినచో, చిత్తు తీర్మానములు స్థాయిసంఘ కార్యాలయమునకు (25)వ ఫర్వర్దిన్ 1353 ఫ- వరకు అందునట్లు పంపవలెను —సకాలమునకందనితీర్మానములు [illegible] కార్యక్రమములోచేర్చబడవు

స్థాయిసంఘము తుల్జాగూడ హైదరాబాదు } మా రామచంద్రరావు కార్యదర్శి

Printed and Published by G. [illegible] Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.